www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 17 నవంబర్ 2023
5
చిత్తూరు



27 నుంచి జిల్లాలో కుల గణన : డిఆర్ఓ



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్, చిత్తూరు: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న కుల గణనకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్స్ ఈనెల 17 నుంచి సిద్ధంగా ఉన్నారని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం డిఆర్ఓ ఛాంబర్‌లో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డితో కలసి అధికారులతో కుల గణన గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కులగణన వల్ల సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చునని అన్నారు. దేశంలో స్వాతంత్రానికి ముందు 1931లో ఈ కార్యక్రమం నిర్వహించారని, దాని ఆధారంగానే నేటికీ ప్రణాళికలు రూపొందుతున్నాయని అయితే ప్రభుత్వం తాజాగా ఈకార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. సచివాలయం యూనిట్‌గా సచివాలయ సిబ్బంది వాలంటీర్ల సహకారంతో కుటుంబాల నుంచి వ్యక్తిగత సమాచారం సామాజిక హోదా సంబంధించిన సమాచారం సేకరించాల్సి ఉంటుందని ఈ సమాచారం ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేయాలని అన్నారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ప్రభుత్వ రక్షణలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కుల గణన ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగింపు ఉండదని స్పష్టం చేసిన డిఆర్ఓ పత్రాలు జారీకి కుల గణనకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 27 నుంచి ప్రారంభించనుండగా ఈనెల 17 నుంచి మండల స్థాయిలో అధికారులకు అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్ నియమించినట్లు తెలిపారు. చిత్తూరు అర్బన్ చిత్తూరు గుడిపాల యాదమరి మండలాలకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్ శివయ్య, తవనంపల్లి, బంగారుపాలెం, ఐరాల, పెనుమూరు మండలాలకు బంగారుపాలెం ఎంపీడీఓ హరి ప్రసాద్‌రెడ్డి, పలమనేరు అర్బన్, పలమనేరు, పెద్దపంజాణి మండలాలకు సంబంధించి పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పుంగనూరు అర్బన్, పుంగనూరు, సోమల, చౌడేపల్లి మండలాలకు సంబంధించి డిఎల్‌డిఓ పలమనేరు ఉమావాణి, కుప్పం అర్బన్, కుప్పం రూరల్, శాంతిపురం, గుడిపల్లి మండలాలకు సంబంధించి ఎంపీడీఓ శాంతిపురం హేమమాలిని, రామకుప్పం, వి.కోట, బైరెడ్డిపల్లి, గంగవరం మండలాలకు సంబంధించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, పూతలపట్టు, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాలకు సంబంధించి పులిచెర్ల తహశీల్దార్ శేషగిరిరావు, గంగాధర్ నెల్లూరు, పాలసముద్రం, ఎస్ఆర్ పురం, వెదురుకుప్పం మండలాలకు సంబంధించి చిత్తూరు డిఎల్డిఓ రవికుమార్, కార్వేటి నగరం, నగరి అర్బన్, నగరి రూరల్, విజయపురం మండలాలకు సంబంధించి కార్వేటినగరం తహశీల్దార్ రవికుమార్‌లను నియమించగా వీరికి నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి వ్యవహరించనున్నారు. సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి రబ్బానీ బాష, డిడి సోషల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఎస్ఈ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, ఎస్డిసి డిజాస్టర్ మేనేజ్మెంట్ శివయ్య, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డ్వామా ఏపిడి ఉమావాణి, పులిచెర్ల తాసిల్దార్ శేషగిరిరావు, కార్వేటినగరం తహశీల్దార్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన ధరలు..
వంటమ్మపై భారాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

పప్పులు, వంటనూనె, కూరగాయలు ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న వంటమ్మలు అష్టకష్టాలతో నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం, అల్పాహారం అందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ఛార్జీలు ఏమాత్రం సరిపోవడం లేదంటున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ధరలు పెరగడంతో ప్రభుత్వ మెనూ మేరకు భోజనం అందించాలంటే చేతి నుండీ ఖర్చు చేయాల్సి వస్తోందంటున్నారు. నాణ్యమైన భోజనం అందించాలంటే ప్రభుత్వం మెనూ ఛార్జీలు పెంచడంతో పాటు వంటమ్మలకు బిల్లులు సకాలంలో చెల్లిచండంతో పాటు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని మెనూ ఛార్జీలు పెంచాల్సిన అవసరముందని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రభుత్వం ఈపథకానికి సంబంధించి బియ్యయం మాత్రమే సరఫరా చేస్తోంది. కూరగాయలు, పప్పు దినుసులు, వంట గ్యాస్ వంటి సామగ్రి నిర్వాహకులే కొనుగోలు చేయాల్సి వస్తోంది. వీటి బిల్లులు ఆలస్యంగా చెల్లిస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. మెనూ ఛార్జీలకు కూడా గతంలో నిర్ణయించినవి కావడంతో నిత్యావసర ధరలు పెరగడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రభుత్వం ఇచ్చేది ఏపాటికి..

ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనానికి ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.88లు, ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.8.57లు చెల్లిస్తోంది. నిత్యావసర వస్తువులు ధరలు పెరిగి ప్రస్తుతం కిలో కందిపప్పు రూ.180, ఉల్లి రూ.80, వెల్లులి రూ.200లు, వంట ఇక కూరగాయలు ఏది కొనాలన్నా కిలో రూ.40 నుంచి 50లు పెట్టాల్సి వస్తోంది. పెరిగిన ధరలు వంటమ్మలకు పెనుభారంగా మారాయి. మధ్యాహ్న భోజనంతో పాటు వారానికి మూడు రోజులు రాగి జావా అందించాలి. గ్యాస్ అదనంగా ఖర్చు అవుతోంది.

మెనూ ఇలా....

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం పెసల పప్పుతో పొంగల్ లేదా వెజ్ పులావ్, గుడ్డు, చిక్కి మంగళవారం పులిహోరా, దొండకాలయ చెట్నీ, గుడ్డు, రాగి జావా బుధవారం వెజ్‌రైస్, ఆలూ కుర్మా, గుడ్డు, చిక్కి గురువారం సాంబార్ బాత్, లేదా పులిహోరా, టమోట చెట్నీ, గుడ్డు, రాగిజావా, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, చిక్కి శనివార అన్నం, ఆకుకూరపప్పు, పప్పుచారు, స్వీట్ పొంగల్, రాగిజావ.

మెనూ ఛార్జీలు పెంచాలి
- వరలక్ష్మి, ఏపి మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్, జిల్లా కార్యదర్శి



ప్రభుత్వం అందిస్తున్న మెనూ ఛార్జీలు పెరిగిన నిత్యావసర ధరలతో ఏమాత్రం సరిపోవడం లేదు. ఎప్పటి నుంచో అడుతున్నాం మెనూ ఛార్జీలు పెంచాలని అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న విధంగా కందిపప్పు సరఫరా చేయాలి. రెండు నెలలుగా అంటే సెక్టంబర్, అక్టోబర్ మాసాల్లో చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే చెల్లించాలి. ప్రస్తుం పప్పు దినుసులు, వంటనూనె ధరలతో పాటు కూరయాల ధరలకు కూడా పెరిగాయి. వంటమ్మలు అష్టకష్టాలు పడుతూనే కొనసాగిస్తున్నారు.

మెనూ కచ్చితంగా అమలు చేయాల్సిందే...

- విజయేంద్రరావు, జిల్లా విద్యాశాఖాధికారి



మెనూ ఖచ్చితంగా అమలు చేయల్సిందే. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నిత్యావసర ధరలు పెరిగిన మాట వాస్తవమే... మెనూ ఛార్జీల పెంపు విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. వంటమ్మల బిల్లులు చెల్లింపు ప్రభుత్వం మంజురు చేసిన వెంటనే ఆలస్యం చేయకుండా వంటమ్మల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతోంది.

చెరువు మట్టి తీస్తే కఠిన చర్యలు

ఇరిగేషన్ ఎస్ఈ విజయ్ కుమార్ రెడ్డి



చెరువు మట్టి తీస్తున్న వారిని హెచ్చరిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: చెరువులో మట్టిని తీరాదని ఇరిగేషన్ ఎస్ఈ విజయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని గుంతూరు పంచాయతీ పరిధిలోని వరదప్ప నాయుని చెరువులో హైవే కాంట్రాక్టర్ అయిన దిలీప్ కన్స్ట్రక్షన్ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తియ్యడాన్ని ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఇక్కడ మట్టి తియ్యరాదని అలా తీస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెంటనే చెరువులో ఉన్న మట్టి తీసే వాహనాలను అక్కడ నుండి పంపి వేయడం జరిగిందన్నారు. దిలీప్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ ఇక్కడ కట్టకు వంద మీటర్ల అవతల మట్టి తీయ్యమని మీకు అనుమతులు ఇస్తే కట్టను కూడా తొలగిస్తూ మట్టి తియ్యరాదని నిబంధనలకు వ్యతిరేకంగా మట్టి తొలగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నరసింహ ప్రసాద్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరు: జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుల కోరిక మేరకు వినూత్నంగా చిత్తూరు జిల్లాలో క్షేత్రస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడంతో 17వ తేదీన వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని పలమనేరు మండలం కొలమాసనపల్లిలోని సలహా మండలి సభ్యురాలు రత్నారెడ్డి ఇంటివద్ద నిర్వహించేటట్లు తీర్మానం చేశారని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకష్ణ ఒ ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన వివిధ ఆర్గానిక్ పంటలకు సంబంధించి అవగాహన, రత్నారెడ్డి చేస్తున్న కృషి, జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేసేందుకు జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి, ఇతరసభ్యుల ఆమోదంతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంకు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులందరూ తప్పక హాజరై క్షేత్రస్థాయి పర్యటనను చేయాలని కోరారు.

పెనుమూరు వైస్ ఎంపీపీ-2గా జ్యోతి ఏకగ్రీవం



ప్రజాశక్తి- వెదురుకుప్పం : పెనుమూరు మండలంలోని రామకష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ -2 దూది అరుణ గత నెల 28వ తేదీ గుండె పోటుతో మతిచెందిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ పెనుమూరు వైసిపి-2కు నోటిఫికేషన్ విడుదల చేసి గురువారం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టింది. గుంటిపల్లి గెస్ట్‌హౌస్‌లో గురువారం ఉదయం 9 మంది ఎంపీటీసీలు జ్ఞానేంద్రరెడ్డితో సమావేశమయ్యారు. కలవగుంట ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతిని పెనుమూరు వైస్ ఎంపీపీ-2గా మహాసముద్రం దయాసాగర్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం ఎన్నిక నిర్వహించగా పెనుమూరు ఎంపీటీసీ సభ్యురాలు జి.సుభాషిని కలవకుంట ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతిని పెనుమూరు-2గా ప్రతిపాదించారు. ప్రస్తుతం మొత్తం 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 9 మంది సభ్యులు జ్యోతిని బలపరిచారు. దీంతో పెనుమూరు వైస్ ఎంపీపీ -2గా జ్యోతి ఎన్నిక లాంఛనమైంది. ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, వైసిపి నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జి.దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, మండల ఉపాధ్యక్షులు దూది శంకర్, ఎంపిటిసిలు శివలింగం, సుబ్రహ్మణ్యం, ఫణి, వాణిశ్రీ, కుసుమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులపై పరిశీలన



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి క్షేత్రస్థాయిలో మార్పులు, చేర్పులపై క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. గురువారం వెలగపూడి నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్థితి, ఈపి రేషియో, ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఈలు, డీఎస్ఈలు తదితర అంశాలపై సమీక్షించి కలెక్టర్లకు తగు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయం నుండి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో పారదర్శక ఓటర్ల జాబితా నిమిత్తం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. 18,19 సంవత్సరాల యువఓటర్ల నమోదుపై ప్రత్యేకదష్టి సారించామని తెలిపారు. ఫారం 6,7,8లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు పూర్తిచేసి పెండెన్సీ కనిష్ట స్థాయిలోకి తీసుకురావడం జరుగుతుందని, కొత్తగా ఓటుహక్కు నిమిత్తం నమోదు చేసుకున్న దరఖాస్తులతో పాటు మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించి జెండర్ రేషియో సమతుల్యం చేయడం జరుగుతుందని, ఒకే డోర్ నెంబర్‌తో ఎక్కువ మంది ఓటు హక్కు కలిగి ఉన్న, డోర్ నెంబర్ లేకుండా ఓటు హక్కును కలిగి ఉన్న ఓటర్ల వివరాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిశీలనను దాదాపు పూర్తిచేయడం జరిగిందని, త్వరలో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి నుండి అందిన వినతులను వంద శాతం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎన్నికల కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ బ్యూలా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

10 రోజుల కార్యాచరణ మేరకు క్షేత్రస్థాయిలో పనులు: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు నిర్దేశించిన ముందస్తు ప్రణాళిక ప్రకారం పటిష్టచర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి సరఫరా, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ అంశాలపై కమిషనర్ గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేశారు. పొన్నియమ్మ గుడి వీధిలో సరఫరా అవుతున్న నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న నీటికి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని, అమినిటీ కార్యదర్శులు రోజూ వార్డు పరిధిలో నీటి సరఫరాను పర్యవేక్షించడంతో పాటు, నీటిలో క్లోరిన్ శాతాన్ని పరీక్షించాలని, లీకేజీలు లేకుండా అరికట్టాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ టీఎల్ఎస్ఆర్ పంపింగ్ స్టేషన్, నీటి సరఫరాను తనిఖీ చేశారు. నీటిలో క్లోరిన్ శాతం, రికార్డులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ముందస్తుగా నిర్దేశించిన 10రోజుల కార్యాచరణ మేరకు చేపడుతున్న పనులను కమిషనర్ తనిఖీ చేశారు. గ్లోరీ గార్డెన్ వద్ద నిల్వచేరిన నీటిలో ఆయిల్‌బాల్స్ వేశారు. పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. తడి, పొడి వ్యర్థాల సేకరణ, వేర్వేరుగా తరలింపు జరుగుతుందా లేదా తనిఖీ చేశారు. చెత్త తరలించే వాహనాల రికార్డులను పరిశీలించారు. డ్రైనేజీ కలలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నియంత్రణకు ఆయిల్‌బాల్స్ వేయాలని, స్ప్రేయింగ్ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, వసతి గహాలు, ఆసుపత్రుల వద్ద ఫాగింగ్ చేయాలన్నారు. అలాగే నగరంలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. స్మార్ట్‌రోడ్డులో భాగంగా కొంగారెడ్డిపల్లి మార్గంలో డివైడర్లలో మొక్కలు పెంచాలని, సెంట్రల్ లైటింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. సాంబయ్య కంటికి వద్ద డివైడర్ ఎక్స్టెన్షన్ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మురుకంబట్టు వద్ద డివైడర్ల పెండింగ్ ఉన్న గ్రీనరీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ చెల్లముత్తు, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈలు లోకేష్, రజని, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులు తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ అరుణ

వరసిద్ధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



సుప్రీం కోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న జెసి శ్రీనివాసులు, ఎస్పీ రిషాంత్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్‌కుమార్ కుటుంబ సమేతంగా గురువారం సాయంత్రం శ్రీకాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, ప్రొటోకాల్ జడ్జి మూడవ అదనపు సివిల్ జడ్జి శ్రీనివాస్, జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. వారి వెంట చిత్తూరు ఆర్‌డిఓ చెన్నయ్య, కాణిపాకం ఎఈఓ కష్ణారెడ్డి, సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తహశీల్దార్ సుశీల, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమకారులను స్మరిస్తూ గ్రంధ పాలకుల సదస్సును కార్యదర్శి శర్మ ప్రారంభించారు. అలాగే ముఖ్యఅతిధిగా సుధాకర్‌రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న అయ్యంకి వెంకట రమణయ్య, రంగనాధం, పాతూరి నాగ భూషణం సేవలను కొనియాడారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారములని, వ్యక్తి మేధస్సుకు మానసిక ఉల్లాసంకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నిత్యజీవితంలో పుస్తక పఠనం దినచర్యగా చేసుకొనుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శర్మ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సేవలను కొనియాడారు. విశ్రాంత ఉద్యోగులు జనార్ధన్, రవీంద్రారెడ్డి, సి.సుబ్రహ్మణ్యం, విజయకుమార్, వసంత కుమార్, గుణశేఖర్, బిలాల్, గజేంద్రబాబు, పూర్ణిమ, తులసీ కుమార్, దేవిబాల, సరస్వతి, శిరీష, లవకుమార్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



సోమల: విద్యార్థులు పుస్తక పట్టణం ద్వారా విలువైన విజ్ఞాన సంపదను పొందవచ్చునని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవరోజు స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులచే పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రామకష్ణ మాట్లాడుతూ గ్రంథాలయోద్యమంలో పాల్గొన్న ప్రముఖులైన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల సర్వోత్తమరావు లాంటి ఉద్యమకారుల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల సిబ్బంది పురుషోత్తం, సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని బాలుర వసతి గృహాన్ని గురువారం పట్టుభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో మాట్లాడి వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్ నారాయణ, టిడిపి నాయకులు లక్ష్మీపతి, శీను, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో

మెరుగైన వైద్య సేవలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ 8వ వార్డు సచివాలయం పరిధిలో షర్మన్ పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. వైద్యశిబిరంలోని కౌంటర్లను పరిశీలించి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని, అందిన సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశిబిరానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేసి, ఐసిడిఎస్, మెప్మా స్టాల్స్‌ను సందర్శించారు. వైద్యశిబిరంలో ప్రత్యేక వైద్యనిపుణులు రోగులకు వైద్యపరీక్షల నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్పొరేటర్ షన్ని షర్మిల, కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సిఎంఎం గోపి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

దళితుల ఏళ్లనాటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- పుంగనూరు: దళితులకు ఏళ్లనాటి సమస్యకి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరిష్కారం చూపారని ఎస్సీ, ఎస్టీ మొనిటరింగ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరా సర్కిల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. దళిత నాయకులు రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా దళితులకు స్మశాన వాటికలు లేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారని, వైయస్సార్ ప్రభుత్వంలో దళితుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. వాటిని గమనించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితుల స్మశాన వాటికులకు స్థలం కేటాయించారని ఇది చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. పుంగనూరు మండలంలో ఉన్న దళితులకు స్మశానవాటికలు స్థలాలు కేటాయిస్తూ వాటిని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. దళిత సంఘాల నాయకులు పెంచుపల్లి కష్ణప్ప, శంకరప్ప, గంగాధరం, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన డ్రైనేజీ కాలువలు ఏర్పాటు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి మండలంలోని లక్కనపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలోని గతంలో జరిగిన గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ ఇచ్చిన మాట ప్రకారం నూతన డ్రైనేజీ కాలువ నిర్మాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం వైసిపి సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపిపి రెడ్డప్ప లక్కనపల్లి మసీదులోని నూతన మురుగునీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి చిన్న సుబ్రమణ్యం, వైస్ సర్పంచ్ రాజేంద్ర, నాయకులు మణిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ధనపాల్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పలువురు ప్రజాప్రతినిధులు తనిఖీ నిర్వహించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, నాయకులు వెంకటరమణ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి సిబ్బంది సకాలంలో విధులకు హాజరవుతున్నారా, ఆసుపత్రికి వచ్చే రోగులకు సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయోనని తనిఖీ చేశారు. వైద్యాధికారి జయసింహ ద్వారా ఆసుపత్రికి అవసరమైన ఇతర వసతులు సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక



ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: మండలంలోని వెంకటాపురం పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ పాల్గొని ఇంటింటికి వెళ్లి పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి టిడిపిని ఆదరించాలని కోరారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలోని వెంకటాపురం, పొదలపల్లి దళిత వాడలో టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ థామస్, టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు 75 మంది వైసిపి నుంచి తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటాపురం గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ తంగవేలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, కుప్పయ్య, దాము, తంగవేలు, చంద్రబాబు రెడ్డి, బాలాజీ నాయుడు, చంగ్రాయ్ యాదవ్, జనార్దన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతి ఆచారి, నాగరాజు, గురు పాల్గొన్నారు.


స్విమ్స్‌లో 'కార్డియాక్ మాస్టర్ హెల్త్' చెకప్ ప్యాకేజీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి: స్విమ్స్ హాస్పిటల్‌లో కార్డియాక్ పేషంట్స్‌కు 'మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీ' విధానం అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. గుండె జబ్బుల పేషంట్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్విమ్స్ నందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారి ఆధ్వర్యంలో స్విమ్స్ క్లినిక్ నందు ఓ.పి విభాగం ద్వారా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నమోదు చేసుకొని ఈప్యాకెజ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేయదలచుకున్న వారు 8333997968 సంప్రదించాలని తెలిపారు.

గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తనిఖీ

తిరుపతి టౌన్ : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ బాలాజీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన వున్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ను గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తనిఖీ నిర్వహించారు. మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డిలకు సూచనలు జారీ చేస్తూ నగరంలోని ప్రతి ఇంటి నుండి చెత్త తీసుకునేటప్పుడే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, నగరంలో ఏర్పాటు చేసిన న్యూ బాలాజీ కాలనీ, వినాయకసాగర్ గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు తరలించాలన్నారు. గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఒక్క వాహనం వేయింగ్ మిషన్, సెన్సార్ ద్వారా ఎంత పరిమాణంలో చెత్త సేకరణ జరుగుతున్నదో తూకం వేయించి రికార్డ్ నమోదు చేయాలన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నకు ఆదరణ : డిప్యూటీ సీఎం



పాలసముద్రంలో డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి - పాలసముద్రం: వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జగనన్నకు ఆదరణ లభిస్తోందని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం పాలసముద్రం మండలం ఆముదల పంచాయతీ గ్రామ సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని సర్పంచ్ అనురేఖ, ఎంపీటీసీ లిఖిత ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి హాజరై వైస్సార్‌సీపీ జెండాను, పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే ప్రజలకు సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ అలాగే పరోక్ష ప్రయోజనాల బదిలీ లబ్ది చేకూర్చే విధంగా వైసిపి ప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. పీహెచ్ కమిటీ ఛైర్మన్ శివప్రకాష్ రాజు, జడ్పిటిసి అనుబలగం, మండల కన్వీనర్ తులసి రామ్ యాదవ్, ఆర్‌బికె చైర్మన్ పోలయ్య, పుత్తూరు కేశవరెడ్డి, సర్పంచ్ మహేష్ బాబు, భాస్కర్ రెడ్డి, వేణు, త్యాగరాజ్, అరుణ్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలం ఆళ్లమడుగు సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి ఆదేశాలతో గురువారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ భారతి, మండల పార్టీ కన్వీనర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సుకుమార్, సొసైటీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ధనంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని, అందరిని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కపాలక్ష్మి అన్నారు. గురువారం మండలపరిధిలోని అన్నూరు సచివాలయంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ సుందర్ రాజ్, ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిస్కష్కరించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్నకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాధరెడ్డి, శేషాద్రి, ధనశేఖర్ వర్మ, చందురాజు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎంపీ రెడ్డప్ప అన్నారు. గురువారం మండలంలోని అమ్మరాజుపల్లి సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డప్ప, ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్ మాత్రమే రాష్ట్ర ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. జడ్పిటిసి సుష్మాబాగారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ.బాబు, అంజమ్మ, సింగల్ విండో అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని స్థానిక సచివాలయంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం సర్పంచ్ కుప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ మనీ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం సచివాలయంలో అభివద్ధి డిస్ప్లే బోర్డును ప్రారంభించి ప్రధాన కుడలిలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి జెండాలను ఆవిష్కరించారు. తహాశీల్దార్ బెన్నురాజు, ఎంపీడీవో కష్ణయ్య, జనార్ధన్ , కాలప్ప పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర అభివద్ధి అని జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. గురువారం మండలంలోని జంబువారిపల్లి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంను సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిపి అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపిటిసి మోగిలయ్య, కిషోర్ కుమార్ రెడ్డి, భరత్ రెడ్డి పాల్గొన్నారు.


పెద్దపంజాణిలో ఎంపి, ఎమ్మెల్యే

పార్శిల్ ఏజెంట్ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి- నగరి: స్థానిక బస్టాండు ప్రాంగణంలోని కార్గో పార్శిల్ ఏజన్సీ కార్యాలయాన్ని ఆర్టీసీ పుత్తూరు డిపో మేనేజర్ ప్రశాంతి తనిఖీ చేశారు. పార్శిల్లు పంపించేవారికి నిరంతరం అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రయాణికులతో కాసేపు చర్చించిన ఆమె బస్సు సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్శిల్ సర్వీసులో కొత్తగా వచ్చిన కార్గో పార్శిల్ సర్వీస్ గురించి ప్రయాణికులకు అవగాహన ఏర్పరిచారు. వ్యాపార ఉత్పత్తులను త్వరిత గతిన సరకులను రవాణా చేయడానికి ఆర్టీసీ ప్రవేశ పెట్టిన కార్గో పార్శిల్ సర్వీస్‌ను వినియోగించుకోవాలన్నారు. రవాణాపరమైన సందేహాలుంటే 73828 82470 నెంబరుకు సంప్రదించాలన్నారు.



గ్రామ సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు


సచివాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఓ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు

మండలంలోని కొత్త వెంకటాపురం, పాత వెంకటాపురం గ్రామాల్లోని గ్రామ సచివాలయాలను గురువారం ఇంచార్జ్ ఎంపీడీవో సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరు, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడం, అనుమతి లేకుండా సెలవులు పెట్టడంపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. గ్రామ సచివాలయం ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి రాఘవేంద్ర రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యాశాఖ ఆడిట్

ప్రజాశక్తి- వెదురుకుప్పం : స్థానిక డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాశాఖ ఆడిట్‌కి డాక్టర్ ఎస్.హరిప్రసాద్, డాక్టర్ పి.సుజనా విద్యాశాఖ సలహాదారులుగా వ్యవహరించారు. ఎన్ఏఏసి నిబంధనలకు అనుగుణంగా ఫైళ్లను ధృవీకరించారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ సారద నాయకత్వంలో కళాశాలలో అమలు చేసిన ఉత్తమ ఆచరణలను వెల్లడించారు. ఐసిఏసి బందానికి చాలా సూచనలు చేశారు. కళాశాలలో విద్యాబోధన నాణ్యతను మెరుగుపరచడానికి చేపట్టిన చర్యలు, విద్యార్థుల శ్రేయస్సు కోసం చేపట్టిన చర్యలు, అధ్యాపకుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి చేపట్టిన చర్యలు, కళాశాల మౌలిక వసతులను మెరుగుపరచడానికి చేపట్టిన చర్యలు, ఎన్‌సిసి నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలన్నారు.



అంగన్వాడీలకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

ప్రజాశక్తి - కార్వేటినగరం

అంగన్వాడీ కార్యకర్తలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునందన అన్నారు. గురువారం ఐసీడీఎస్ కార్యాలయంలో శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పోషణ ట్రాక్, అలాగే టీహెచ్‌ఆర్, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న జగనన్న సంపూర్ణ పోషణ పోషణ ట్రాక్టర్‌తో పాటు మరన్ని యాప్‌లపై కార్యకర్తలకు అవగహన ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కటీ యాప్లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్యామిని, భారతి, శకుంతల, ఇందిర, బిపీఏ పూర్ణచంద్ర, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

ముందంజలో సహకార సంఘాలు



ప్రజాశక్తి- నగరి: సహకార సంఘాలు ముందడుగులో పయనిస్తోందని పీఏసీఎస్ అధ్యక్షులు ఎ.తిరుమలరెడ్డి అన్నారు. గురువారం 70వ సహకార వారోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలో సహకార జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు ముందంజలో ఉన్నాయన్నారు. ఇంకా డిజిటలైజేషన్ కొరకు సాంకేతిక అనువర్తీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడం అవసరమన్నారు. డిజిటలైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వం 2516 కోట్లు కేటాయించి చిన్న, మధ్య తరహా రైతులకు లబ్దిచేకూరేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించడానికి సాంకేతిక నైపుణ్యతా లోపం అడ్డుపడే పరిస్థితి రాకుండా సాంకేతికతను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఈవో తులసిపిళ్లై, నగరి బ్రాంచ్ మేనేజర్ సందిప్ సహకార సంఘాల ఆవిర్భావం, ఎదుగుదల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు కె.ఆనంద్, కార్తిక్, వెంకటేశ్, సంఘ డైరెక్టర్లు దామోదరం, నాగరత్నం, సిబ్బంది శేఖర్, కార్తిక్, లేపాక్షి, తనికాచలం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



ప్రజాశక్తి- నగరి: ఎంఎన్ కంటి వైద్యశాల, నెహ్రూ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో సమాజ సేవకర్త నవీన్ అధ్యక్షతన నింద్ర మండలం ఇరుగువాయి పంచాయతీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో పంచాయతీకి సంబంధించిన వద్ధులకు కంటి వైద్యులు డాక్టర్ నివీన్ పరీక్షలు నిర్వహించి ఏడుగురికి కంటిపొర శస్త్ర చికిత్స చేయాలని సూచించారు. తమ ఎంఎన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలోనే ఉచితంగా చేస్తామని తెలిపారు. అలాగే పాల్ ప్రేమ్‌కుమార్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ రేవతి జ్వరం, జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులు కావలసిన మందులను సుమారు 75మందికి ఉచితంగా అందించారు. అలాగే ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించి వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు మీద సూచనలను, సలహాలు అందించారు. నెహ్రూ యువజన సేవాసంఘం అధ్యక్షులు రాజేష్, ఆనందన్, తదితరులు పాల్గొన్నారు.

'ఆనం' ఆరోపణలపై...

'ఎవి ధర్మారెడ్డి' ఖండన

ప్రజాశక్తి - తిరుమల: టిడిపి నాయకుడు ఆనం వెంకట రమణారెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి ఖండించారు.. నిజాయితీ అధికారులపై ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపణలు చేయడం మంచి సాంప్రదాయం కాదన్నారు.. గురువారం టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డిపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టిటిడి ఈవోకౌంటర్ ఇచ్చారు టిటిడి ఈవో ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఆనం వెంకటరమణారెడ్డి అనే వ్యక్తి తనపై చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. తనపై చాలా వైల్డ్ అలిగేషన్స్ చేయడమే కాకుండా పబ్లిక్ లో తన పరపతిని దెబ్బతీసేందుకు ఆనం ప్రెస్ మీట్ పెట్టారని, ఇండియన్ డిఫెన్స్ అకాడమీకి చెందిన వ్యక్తికి టీటీడీ ఈవోగా గానీ, జేఈవోగా గానీ పని చేసే అర్హత లేదని ఆనం ఆరోపణ చేసినట్లు తెలిపారు.. సెక్షన్ 107 ఆఫ్ ద ఎండోమెంట్ ఆక్ట్ ప్రకారం టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేసే అర్హత తనకు ఉందని, దేవదాయ శాఖ చట్టం మేరకు టీటీడీ ఈవోగా నియమితుల అవ్వాలంటే జిల్లా కలెక్టర్ లేదా సమాన హోదాలో పని చేసి ఉండాలని ఆయన తెలిపారు.. 1991 బ్యాచ్ కి చెందిన తాను ప్రిన్సిపల్ సెక్రెటరీ హోదా కంటే ఎక్కువ హోదాలో ఉన్న పోస్టులు బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.. టిటిడి ఈవోగా నాకు అర్హత లేదని తిరుపతికి చేందిన ఓ వ్యక్తి హైకోర్టుకి వెళ్తే, హైకోర్టు పరిశీలించి తన నియామకంపై హైకోర్టులో దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు కొట్టేసిందన్నారు.

క్రైం న్యూస్

వృద్ధురాలి పై అత్యాచారం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

ఓ వృద్ధురాలిపై అత్యాచారం చేసిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ నాగరాజురావు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మొగలివారిపల్లి పంచాయతీ పాలమాకులపల్లి గ్రామం తులసికుంట వద్ద శేషాపురం గ్రామానికి చెందిన స్వామినాథన్ భార్య మునెమ్మ, (75)లు వారి మామిడి తోపులో చిన్న గుడిసె వేసుకొని అందులో మేకలను చూసుకుంటూ రాత్రి సమయంలో అక్కడ నిద్రపోతూ ఉండేవారు. ఆమె మేకల కొట్టం వద్ద నిద్రపోతూ ఉండగా శేషాపురం గ్రామానికి చెందిన బాబు కుమారుడు రామ్మూర్తి (25) రాత్రి సమయంలో మద్యం తాగి మత్తులో ఆమెను చంపుతానని బెదిరించి అత్యాచారం చేసినట్టు ఫిర్యాదు రావడంపై అతనిపై కేసు నమోదు చేసి ఆమెని ఆసుపత్రికి తరలించి కేసును చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

వ్యక్తి అరెస్టు



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అక్రమ మద్యం విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్ చేసినట్టు చిత్తూర్ రూరల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ గురువారం చిత్తూరు పలమనేరు జాతీయ రహదారి టేకుమంద క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రామకుప్పం మండలం పందాల మడుగు గ్రామానికి చెందిన సుందరేశ్ ఏ.అజిత్ ద్విచక్ర వాహనంలో అక్రమంగా 130 కర్ణాటక మద్యం బాటలను తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. దీంతో అతన్ని అరెస్టు అదుపులోకి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. అలాగే అక్రమ మద్యాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈదాడుల్లో హెడ్ కానిస్టేబుల్ కష్ణయ్య, సుబ్రహ్మణ్యం గౌడ్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, వెంకటేష్, మమత, రేఖ, పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి

8 నెలలు జైలు శిక్ష

ప్రజాశక్తి- పుంగనూరు: రాత్రివేళల్లో ఇంటిలో ఎవరు లేని సమయంలో దొంగతనానికి పాల్పడిన నిందితునికి 8నెలలు జైలు శిక్ష విధించినట్లు సిఐ రాఘవరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం మండలం పెద్దబంగారు నత్తం గ్రామానికి చెందిన వేణుగోపాలచారి కుమారుడు రామచంద్రప్ప పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇతనిపై పుంగనూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు పలు సెక్షన్‌లపై అప్పటి ఎస్సై మోహన్ కుమార్ కేసులు నమోదు చేశారు. ఫిర్యాది తరపున ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకష్ణ వాదనలు వినిపించారు. కేసు వాదోపవాదాలు విన్న తర్వాత ముద్దాయి నేరం చేశారని రుజువు కావడంతో పుంగనూరు మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎనిమిది నెలలు జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా విధించారు.

హత్య కేసులో కీలక సాక్షులు

ప్రజాశక్తి- సోమల

సోమల మండలం నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన పలగాని వెంకట సిద్ధులు 6.8.2017 తేదీన నెల్లిమంద తిరునాళ్లకు చాందిని బండి వెంట వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు వెంకట సిద్దులు కుమారుడు నాగరాజ తండ్రి కోసం గాలించగా తమ వ్యవసాయ బోరు వద్ద రక్త గాయాలతో పడి ఉన్న ఉన్నాడు. వెళ్లి చూడగా అప్పటికే మతిచెంది ఉన్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించిన ముద్దాయిలైన సుధాకర్, రెడ్డప్ప పథకం ప్రకారం వెంకట సిద్ధులను హత్య చేసినట్లు తేలింది. దీంతో ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. గురువారం మదనపల్లె కోర్టులో సాక్షుల విచారణలో పుంగనూరు రూరల్ సీఐ కష్ణారెడ్డి ఆదేశాల మేరకు సోమల ఎస్సై వెంకట నరసింహులు సాక్షులను మదనపల్లె కోర్టులో హాజరు పరచగా ముద్దాయిలకు కఠిన శిక్షపడే విధంగా విచారణ జరిగింది.